# వేలుపిళ్లై

రెండు కొత్త కథలు చేర్చి



సి. రామచంద్రరావు

# వేలుపిళ్లై

రెండు కథలు చేర్చి

**- సి. రామచంద్రరావు**

© సి. రామచంద్రరావు

ఈ పుస్తకాన్ని డిజిటల్ పబ్లిష్ చేసిన వారు :

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

# పొగడపూలు

గొప్ప కథలు రాసిన టాప్‌టెన్ రచయితలలో మీకు చప్పున గుర్తొచ్చే ఒక్కపేరు చెప్పమని అడగ్గానే చాసోగారు ఠక్కున చెప్పిన పేరు **సి. రామచంద్రరావు.**

రాసికన్న వాసికే విలువనిచ్చే అమితమిత రచయితలలో చాసో తరువాత సి. రామచంద్రరావు గారినే చెప్పుకోవాలి.

యాభై అరవై యేళ్లలో సి. రామచంద్రరావుగారు రాసినవి తొమ్మిది కథలే!

నల్లతోలు, వేలుపిల్లి, ఏనుగులరాయి, టెన్నిస్ టూర్నమెంటు, గాళిదేవరు, కంపెనీలీజ్... మైగాడ్! వేటికవే! ఇన్నేళ్ళయినా వాడిపోని పొగడపూలు, అపురూపాలు, ఆరనిదీపాలు.

ఇవి నిజాయితీ గల కథలు అన్నారు చాసోగారు.

రోజు ఎన్నో కథలు చదువుతున్నా, కథలలో మునిగితేలుతున్నా మళ్ళీ ఈయన కథ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేటంతటి అపురూప శిల్పాలు అన్నారు నండూరి రామమోహనరావు గారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో – ఆ గోల్డెన్ పీరియడ్‌లో నండూరివారి సరసన సహాయకుడిగా పనిచేసిన నేనూ, రావుగారి కథలకు బొమ్మలు వేసిన బాపూ ఈ కథలు చదివి త్రిల్లయిపోయేవాళ్ళం. చెప్పుకుని తల్చుకుని మురిసిపోయే వాళ్ళం...

కావ్యాల్లాంటి కథలు అన్నారు ఇంద్రగంటి శ్రీకాంతశర్మగారు.

అంతర్జాతీయ స్థాయిగల కథలు అన్నారు ఆదివిష్ణుగారు.

ఎన్నోయేళ్ళు – ఉహూ, 'హూ - టీ' ఎస్టేట్స్‌లో ఉన్నతాధికారిగా ఉన్న ఈ లాయర్ – మానేజర్- తెల్లదొరల – నల్లదొరల మధ్య హాయిగా విహరించారు. వెలుగునీడలు చూశారు. మనకు చూపించారు. టెన్నిస్ ఛాంపియన్‌గా ఎన్నో ట్రోఫీలు గెలిచారు. రావుగారి సోదరులందరూ టెన్నిస్ ఆటగాళ్ళే. ఒక సోదరుడి కొడుకు – వింబుల్డన్ ప్లేయర్ మహేష్ భూపతి.

రామచంద్రరావు గారు మనతో మాట్లాడేది తెలుగే అయినా టెలుగులా వినపడుతుంది. స్టయిలు హొయలు అంతా ఇంగ్లీషే. మాటా ఇంగ్లీషే. కాని మనసంతా తెలుగు. రామచక్కని తెలుగు. స్పష్టమైన ఖచ్చితమైన తెలుగు.

ఈ తెలుగు కథలకు పుట్టినిల్లు రావు గారి కలం అయినా చాలా కథలకు మెట్టినిల్లు తమిళనాడు! తమిళతంబీలు చాలమంది కనిపిస్తారు. అయినా వాళ్ళంతా మనవాళ్ళయిపోయి మనలో ఒకళ్ళయిపోతారు. అదీ రావుగారి శిల్పం – ప్రజ్ఞ!

ఇంగ్లీషు, తెలుగు, తమిళ పాత్రల చుట్టూ అల్లిన ఈ కథలు – ఏ దేశంలోనయినా రాణించే కథలు.... మాటల వెనక మనసులను ఎక్స్‌రే తీసి చూపించగల కథలు. అన్‌హెర్డ్ మెలోడీస్ ఆర్ స్వీటర్ స్టిల్ అన్నట్టు – ఆకుచాటుపిందెలా, మబ్బుచాటు వెన్నెలలా, నీడచాటు నీడలా – ఆయన కథలలో మాటచాటు మాటల అంతరంగ తరంగాలు – అపురూప శిల్పాలు.

గంగిగోవుపాలు గంటెడైనను చాలు అని వేమన్న అన్నా – ఈ గోవు మరిన్ని పాలు చేపాలని రావుగారిని కోరుకొందాం.

అంతవరకూ ఆయన రాసిన ఆ కాసినీ మేసిమేసి నెమరేసి ఆనందించుదాం...

-ముళ్ళపూడి వెంకటరమణ.

*మొదటి ముద్రణకు*

## పరిచయం

సి. రామచంద్రరావుగారి కథలంటే నాకు చాలా ఇష్టం. అవి ఇంకా చాలామందికి ఇష్టం కావడానికి కనీసం ఒక శతాంశమైనా నేను కారణం కావడం నా కిప్పటికీ సంతోషం కలిగిస్తుంది.

రామచంద్రరావుగారిని చూస్తే కథలు రాసేవాడిలా, అందులోనూ తెలుగులో రాసేవాడిలా కనిపించరు. తెలుగు కథలు రాసేవారి కొక ప్రత్యేకమైన తరహా వుంటుందని నా ఉద్దేశం కాదు. అయినా, రామచంద్రరావుగారిలో కథా రచయితను చటుక్కున పోల్చుకోవడం కష్టం. తెలుగును, ఇంగ్లీషును కూడా ఇంగ్లీషు యాసతో మాట్లాడే ఆయనను టెన్నిస్ ప్లేయరనో, ఏ టీ, కాఫీ ఎస్టేట్ల మేనేజరనో పరిచయం చేస్తే తేలిగ్గా నమ్మవచ్చు. నిజానికి ఆయన ఈ రెండూ కావడమే కాక, కథా రచయిత కూడా కావడం ఒక విశేషం.

ఈ కథలలో స్థలం తెలుగుదేశం కాదు; పాత్రలు, వాతావరణం తెలుగువికావు. అందుచేత వీటిలో తెలుగుదనం లోపించిందంటే నేనేమీ చెప్పలేను – తెలుగు వాతావరణం వుండటమే తెలుగు కథలకు గొప్పదనం కాదని తప్ప. ఈ కథావస్తువులన్నీ రచయిత తనకు తెలిసిన, పరిచితమైన జీవితంలో నుంచి ఏరుకుని, పరిశీలించి, భావనచేసి రాసినవే. అందుచేత, వీటిలో ఒక నిజాయితీ, ఒక వాస్తవికత వున్నాయి. కనుకనే, అవి సజీవంగా కదులుతున్నట్టు వుంటాయి; మనల్ని కదలిస్తాయి. ఈ గుణ విశేషం, వల్ల అవి నిస్సందేహంగా గొప్ప కథలే. అవి రాసినవాడు తెలుగువాడు కావడం మరొక విశేషం.

ఈ సంపుటిలో అన్నిటిలోకి నాకు నచ్చిన కథ ఏదంటే త్వరగా చెప్పలేను. అన్నీ అన్ని రకాలు; దేని వైచిత్రి దానిదే. ఒక్కొక్క దానిలో ఒక్కొక్క విధంగా మానవ స్వభావోన్మీలనం చేయడంవల్ల ఈ కథల వైవిధ్యం పఠితలను ఎంతైనా ఆకర్షిస్తుంది. అయినా నిగ్గతీసి అడిగితే, ఈ సంపుటిలోని రెండవ కథను, దానికంటే ముందుగా మొదటి కథను పేర్కొంటాను. మొదటికథ నాకు బాగా నచ్చడానికి కారణం వారపత్రిక పోటీలో మొదటి బహుమతి పొందినదని మాత్రమే కాదు. చదవండి, మీకే తెలుస్తుంది.

రామచంద్రరావుగారు తరుచుగా వ్రాయరు. ఒక కథకు, మరొక దానికి మధ్య చాలా వ్యవధి వుంటుంది. ఇవి మొదట్లో ఆంధ్ర వార పత్రికలో ప్రచురిత మవుతున్నప్పుడు మళ్ళీ ఆయన కథ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసే పాఠకులు పెక్కుమంది వుండేవారు. ఎప్పుడో బుద్ధి పుట్టినప్పుడు తోచినప్పుడు ఆయన కథ రాస్తారు. ఉద్యోగ విధులు అడ్డురావడం దీనికి ప్రధాన కారణం కాకపోవచ్చు. ఒకసారి అడిగితే ఆయన చెప్పినట్లు జ్ఞాపకం – మంచి కథావస్తువు దొరికేవరకు, దాని ఎత్తుగడనుంచి ముగింపు వరకు సంవిధానమంతా మనస్సులో స్పష్టంగా రూపు కట్టేవరకు తాను

కథ రాయలేనని. ఇది నిజం కావచ్చు. కనుకనే, ఈ కథలలో ఇంత మంచి శిల్పం, వైవిధ్యం సాధించారేమో ననిపిస్తుంది. ఏమైనా, ఈ సంపుటిలోని కథలన్నీ నాలుగైదేళ్ళ క్రిందట రాసినవే. ఆ తరువాత ఆయన కథ రాసినట్టు నాకు జ్ఞాపకం లేదు.

ఎందుకు రాయడం లేదు సి.రా.రావు గారూ?

**-నండూరి రామమోహనరావు**

విజయవాడ,

14-12-64

# ఇందులో…

పొగడపూలు ..... 4

పరిచయం ..... 6

వేలుపిళ్లై ..... 9

నల్లతోలు ..... 23

ఏనుగుల రాయి ..... 37

టెన్నిస్ టూర్నమెంట్ ..... 51

ఉద్యోగం ..... 64

గాళిదేవరు ..... 80

ఫ్యాన్సీడ్రెస్ పార్టీ ..... 100

కంపెనీ లీజ్ ..... 110

క్లబ్ నైట్ ..... 122



## వేలుపిళ్లై

రెట్టింపు బరువు వేసుకుని, లారీ మూలుగుతూ కొండ ఎక్కి ఎస్టేటు పెద్దబజార్లో ఆగింది. పేరుకి పెద్దబజారు కాని ప్రాస్పెక్ట్ టీ ఎస్టేటు పెద్దబజార్లో నాలుగే నాలుగు దుకాణాలు. రెండు కిరణా దుకాణాలు, ఒక కాఫీ 'క్లబ్బు'. నాలుగో దుకాణంలో ఒక భాగం మంగలిషాపు. రెండోభాగం జోళ్ళషాపు. దుకాణాల్లో మనుష్యులు గుమ్మంలోనుంచి బయటికి తొంగిచూసి, "సామాన్లు వచ్చాయ్" అన్నారు. డ్రైవరు దిగి గాలికి లారీ ఇంజను చల్లారడానికి బోనెట్ తెరిచిపెట్టాడు. రెండోపక్క గోపాల చెట్టియార్ కులాసాగా నవ్వుతూ కిందికి దూకాడు. అప్పటికప్పుడే రోడ్డుప్రక్కల కబుర్లు చెప్పుకుంటున్న పనిలేని కుర్రాళ్ళు అయిదారుగురు లారీ చుట్టూ మూగారు.

"ఏరా శనిగ్రహాల్లారా, అప్పుడే నేనొచ్చినట్లు పసికట్టేశారా?" అని గట్టిగా నవ్వాడు గోపాల చెట్టియార్. లాల్చీ జేబులో నుంచి ఒక కట్టబీడీలు పైకితీసి తలో నాలుగూ పంచిపెట్టాడు.

"అగ్గిపెట్టె కూడా ఇప్పించండి" చనువుగా అడిగాడు ఒక కుర్రాడు.

"ఓరి కుక్కా, బీడీ ఇచ్చింది కాకుండా అగ్గిపెట్టెకూడా తెమ్మంటావా? తీసుకో, పో!"

అగ్గిపెట్టె తీసి కుర్రాడి చేతిలో పెట్టాడు చెట్టియార్. చెట్టియార్ తిట్లలో ఆగ్రహం కాని, అసహ్యం కాని లేవు. అతను వాళ్ళని పలకరించే తీరే అంత.

"మా సోమరిపోతు వెధవల్ని చూడండి" లారీలో ఎత్తుగా వేసిన సామానులమీద నిశ్చింతగా నిద్రపోతున్న ఇద్దరి మనుషుల్ని చూపిస్తూ అన్నాడు చెట్టియార్. "ఒరే కడలేశా, వాళ్ళని కొంచెం లేపరా బాబూ! మిమ్మల్ని చూసి బుద్ధయినా తెచ్చుకోమంటాను."

కొందరు కుర్రాళ్ళు వర్షంపడితే సామాన్లు తడవకుండా కప్పిన టార్పాలిన్ తాళ్ళని విప్పడం మొదలు పెట్టారు. ఒకళ్ళిద్దరు "ఇరులప్పా, కరుప్పయ్యా" అని నిద్రపోతున్న వాళ్ళని లేపడానికి ప్రయత్నించారు.

గోపాల చెట్టియార్ రేగిన బట్టతలని చేత్తో సరిచేసుకుని, తెల్లటి లాల్చీ మీద జరీ కండువాని తడిమి చూసుకుని, సిల్కు అడ్డపంచె జారిపోకుండా ఇంకొకసారి బిగదీసి కట్టుకుని మందహాసం చేస్తూ, వేలుపిళ్లై దుకాణానికి దారితీశాడు.

“నమస్కారం షావుకారుగారూ!”

రోడ్డు కవతలివైపున వున్న టీ ‘క్లబ్బు’లో నుంచి మునుసామి గౌండర్ చేతులు జోడించాడు.

“ఏం గిరాకీ, గౌండర్. అంతచేటు అరుస్తున్నావ్, టీ నీళ్ళు పోస్తావా?”

తమలపాకులు నమిలి నమిలి పారపట్టిన పళ్ళు ఎర్రటి పెదాల్లో నుంచి చూపిస్తూ వేళాకోళం చేశాడు చెట్టియార్. ఏదో విశేషం వుండాలనుకుని రోడ్డు కిటుపక్కగా వెళ్ళాడు.

“ఏమయ్యోవ్, పెద్దమనిషీ, ఈసారికూడా బాకీ వాయిదా పెడదామని ఎత్తు వేస్తున్నావేమో, కుదరదు” చెట్టియార్‌కి హాస్యధోరణిలో మాట్లాడడం అంటే యిష్టం. నిజానికి అతని బాకీ గురించి ఆలోచించడమే లేదు. చెట్టియార్ ప్రతి శుక్రవారం అపరాలూ, కాయగూరలూ, చిల్లర సామానూ లారీలో తీసుకువచ్చి, ఏనమలై కొండల ఎస్టేట్లు బజార్లలో చిల్లర షావుకార్లకి అమ్ముతూ వుంటాడు. సరుకులకి వారం వారం ధర వసూలు చెయ్యడం పద్ధతిలేదు. అడపా తడపా ఎప్పుడు వీలుగా వుంటే అప్పుడు పుచ్చుకోవడమే. బాకీల్లో కొంతభాగం రాకపోయినా నష్టం లేకుండా ధరలు నిర్ణయించుకు అమ్ముతుంటాడు.

“ఎంతమాట సెలవిచ్చారూ, ఈ వారం ఇచ్చేస్తానని చెప్పిం తరవాత మాట తప్పడానికి వీలవుతుందా?” అన్నాడు గౌండర్.

“ఇదెప్పటినుంచి మొదటుపెట్టేవ్ గౌండరయ్యా? అయితే నువ్వు ఆడితప్పవన్నమాట” గౌండర్ వీపు చరిచాడు చెట్టియార్. అతని వేళ్ళ ఉంగరాల దొంతర్లు గౌండర్ ఎముకలకి గుచ్చుకున్నాయి. వీపు తడుముకుంటూ గౌండర్ అన్నాడు.

“కొంచెం టీ తాగిపోతారేమోనని పిలిచాను.”

ఈసారి చెట్టియార్‌కి నిజంగా ఆశ్చర్యం వేసింది. ఈ పిసినారి గౌండర్ టీ తాగమని అడగడమేమిటి, బాకీ అడిగీ అడక్కుండానే చెల్లించేస్తా ననడమేమిటి! తమాషాకి టీనీళ్ళు పోస్తావా అన్నాడు కాని నిజంగా తను

గౌండర్ దుకాణంలో తాగుదామని కాదు. భోజన పానాలు తనెప్పుడూ వేలుపిళ్లై ఇంట్లోనే చేస్తాడని గౌండర్‌కి తెలుసుకదా.

"అబ్బే, ఎందుకూ శ్రమ. నాకోసం వేలుపిళ్లై చేసి వుంచుతాడుగా" అన్నాడు చెట్టియార్.

"శ్రమేమిటి, తమలాంటివారికి ఆతిథ్యం ఇవ్వడం కుదరాలేకాని, తమ దయ వుంటే ఇక నుంచి సౌకర్యాలన్నీ నేనే చూస్తాను" కొంచెం సేపు ఆగి గౌండర్ మళ్ళీ అన్నాడు.

"సెందామరై చచ్చిపోయిందిగా!"

"ఆః!" తన చెవులు తనే నమ్మలేకపోయాడు చెట్టియార్.

"మొన్న శుక్రవారం నే వచ్చినప్పుడు బాగానే వుంది. ఇంతలోకే యింత అన్యాయమా?"

"తమరు వెళ్ళిపోయిన మర్నాడు హఠాత్తుగా పోయింది."

"నే వెళతా" లేచాడు చెట్టియార్.

"వేలుపిళ్లై యింట్లో లేడు" అన్నాడు గౌండర్.

"ఎక్కడున్నాడు?"

"పోయిన అయిదురోజులుగా ఆ వినాయకుడి గుడిదగ్గర ఏడుస్తూ పడివున్నాడు. పాపం, సెందామరై చచ్చిపోడం పెద్దదెబ్బ."

గౌండర్ కులాసాకి కారణం ఇప్పుడు చెట్టియార్‌కి అర్థమైంది. ఆ బజార్లో వేలుపిళ్లైకీ, గౌండర్‌కీ పోటీ. ఇద్దరికీ కిరాణా దుకాణం వుంది. గౌండర్ టీ 'క్లబ్బు' కూడా నడుపుతున్నాడు. అయినా అమ్మకంలో వేలుపిళ్లైదే పైచెయ్యి. వేలుపిళ్లై నమ్మకస్థుడనీ, న్యాయస్థుడనీ, మాటమర్యాద కలవాడనీ పేరు. గత మూడు సంవత్సరాలుగా చెట్టియార్ స్నేహం కలిశాక వ్యాపారం వృద్ధికూడా అయింది. అతని పచ్చదనం గౌండర్‌కి ఎప్పుడూ కన్నెర్రగా వుంటూనే వచ్చింది. ఇప్పుడు సెందామరై పోయి వేలుపిళ్లై ఏడుస్తుంటే పోటీ లేకుండా వ్యాపారం వృద్ధి చేసుకోవడానికి కలలు కంటున్నట్లున్నాడు గౌండర్.

చెట్టియార్ వేలుపిళ్లై దుకాణంలో అడుగు పెట్టేసరికి పని కుర్రాళ్ళూ, నలుగురైదుగురు ఎస్టేటు కూలీలూ కలిసి పచ్చీసు ఆడుకుంటున్నారు. చెట్టియార్‌ని చూసి లేచి నుంచున్నారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=142**